

ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులపై సర్వే నిర్వహిస్తున్న మునిసిపల్ అధికారులు

పకడ్బందీగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక

● బడంగ్‌పేట్ ఏఎంసీ శ్యాంసుందర్

సరూర్‌నగర్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటిస్తున్నామని, లబ్ధిదారుల ఎంపికను పకడ్బందీగా నిర్వహిస్తున్నామని బడంగ్‌పేట్ కార్పొరేషన్ అదనపు మునిసిపల్ కమిషనర్(ఏఎంసీ) వి.శ్యాంసుందర్ పేర్కొన్నారు. కార్పొరేషన్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తులపై కమిషనర్ సరస్వతి ఆదేశాల మేరకు ఏఎంసీతో పాటు ఇతర సిబ్బంది క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం పలు డివిజన్లలో పర్యటించిన అధికారులు అక్కడి దరఖాస్తుదారులను కలిసి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్యాంసుందర్ మాట్లాడుతూ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులు గమనించి నమోదు చేసుకుంటున్నామని చెప్పారు. ఉన్నతాధికారులు దరఖాస్తుల సర్వేపై అందజేసిన నిబంధనల మేరకు వివరాలు సేకరించి నివేదిక తయారు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో అధికారులు పి.వెంకన్న, సఖ్‌లేశ్, రామనుజన్‌రెడ్డి, సత్తయ్య పాల్గొన్నారు.



బాబూరావుకు చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

సరూర్‌నగర్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడకు చెందిన దడిగ పద్మ ఇటీవల అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరగా వైద్యానికి ఎక్కువ మొత్తంలో ఖర్చయింది. దాంతో ఆమె సీఎం సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం రూ.60వేలు మంజూరు చేసింది. దీనికి సంబంధించిన చెక్కును శనివారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి బాధితురాలి భర్త బాబూరావుకు అందజేశారు. కార్యక్రమంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రీధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, జగన్, భాస్కర్ పాల్గొన్నారు.



అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డితో గౌరవ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి తదితరులు

షటిల్ ప్లేయర్స్ అసోసియేషన్ కార్యవర్గం

చాదర్‌ఘాట్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): దిల్‌సుఖ్‌నగర్ షటిల్ ప్లేయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గంగుల వెంకటేశ్వర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అసోసియేషన్ గౌరవ చైర్మన్, మాజీ కార్పొరేటర్ సామ ప్రభాకర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని శనివారం ప్రకటించారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా స్వామిగౌడ్, ఉపాధ్యక్షులుగా ఎంఎస్‌రావు, వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా సింగిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా రామకృష్ణ, జాయింట్ సెక్రెటరీగా బీఎస్ రాజు, చలపతి, కోశాధికారిగా చంద్రశేఖర్‌గౌడ్ ఎన్నికయ్యారు. కార్యవర్గసభ్యులుగా విక్రమ్‌రాగి, ఏవీరెడ్డి, గోపీనాథ్‌రెడ్డి, కృష్ణ, కిరణ్ ఎన్నికైనట్లు ప్రకటించారు.



కుంట్లూర్ రోడ్డులో ఆక్రమణలను తొలగిస్తున్న జీహెచ్‌ఎంసీ అధికారులు

కుంట్లూర్ రోడ్డులో ఆక్రమణల తొలగింపు

హయత్‌నగర్ ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): రోడ్డును ఆక్రమిస్తూ ఏర్పాటు చేసిన షెడ్లను ఇతర వ్యాపార నిర్మాణాలను జీహెచ్‌ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. శనివారం ఉదయం మన్సూరాబాద్ డివిజన్ కుంట్లూర్ రోడ్డు నుంచి మదర్ డెయిరీ వరకు రోడ్డుకు ఇరువైపుల వ్యాపారులు ఏర్పాటు చేసిన దుఖానాలను పోలీసుల బందోబస్తు నడుమ జేసీబీతో తొలగించారు. దీంతో దుఖానాదారులు, అధికారుల మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసులు వారిని అడ్డుకుని అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. కార్యక్రమంలో టౌన్‌ప్లానింగ్ ఏసీపీ శ్యామ్‌సన్, చైన్‌మెన్‌లు విజయ్, రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వేసవి శిక్షణా శిబిరం ప్రారంభం

కొత్తపేట, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): కొత్తపేట డివిజన్ పరిధి న్యూ నాగోల్ / స్నేహపురికాలనీ సీనియర్ సిటిజన్స్ ఫోరం భవనంలో శనివారం విశ్వహిందూ పరిషత్(వీహెచ్‌పీ)మాతృశక్తి విభాగం బాల సంస్కార కేంద్రం ఆధ్వర్యంలో 15 సంవత్సరాలలోపు పిల్లలకు వేసవి శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరం 23 రోజుల పాటు కొనసాగుతుందని ప్రతినిధులు పద్మశ్రీ, లతాశ్రీ, ఇందిర తెలిపారు. పిల్లలకు దేశభక్తి గీతాలు, నీతి కథలు, మహాభారత, రామాయణ ఇతిహాసాల కథలు పరిచయం చేయనున్నట్లు ప్రతినిధులు పేర్కొన్నారు. ఫోరం అధ్యక్షుడు కొమర్రాజు జ్ఞానకుమార్, కార్యదర్శి మూర్తి, పరశురాం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మేడేను జయప్రదం చేయాలి



బైరామల్‌గూడ సాగర్‌రింగ్‌రోడ్ చౌరస్తాలో మేడే పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జీహెచ్‌ఎంసీ ఎంప్లాయిూస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆలేటి ఎల్లయ్య

చంపాపేట, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మే 1న నిర్వహించనున్న మేడేను జయప్రదం చేయాలని జీహెచ్‌ఎంసీ ఎంప్లాయిూస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆలేటి ఎల్లయ్య కోరారు. చంపాపేట డివిజన్ బైరామల్‌గూడ సాగర్‌రింగ్‌రోడ్ చౌరస్తాలో శనివారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎల్లయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మేడే పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 1న ఎల్బీనగర్ నియోజకవర్గంలోని కార్మికులందరు మేడే వేడుకలను ఘనంగా జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో కేవీపీఎస్ సర్కిల్ కార్యదర్శి దుర్గారావు, యూనియన్ నాయకులు జంగయ్య, గోపీ, మంజుల, కళావతి, హేమలత, జయమ్మ, పద్మ, స్వరూప, యాదమ్మ, లక్ష్మి, పుల్లమ్మ పాల్గొన్నారు.

రజతోత్సవ సభను విజయవంతం చేయండి

● ఎమ్మెల్యేలు సబితారెడ్డి, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): వరంగల్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సరూర్‌నగర్ డివిజన్‌లోని హుడాకాలనీ, వీఎంహోం, పంజాలకాలనీ, వెంకటేశ్వరకాలనీ రోడ్ నంబర్ 5, భగత్‌సింగ్‌నగర్ కమ్యూనిటీహాల్, మహిళా మండలి భవనం, హుడా కాంప్లెక్స్‌లలో నిర్వహించిన జెండా పండుగలో ఆమె పాల్గొని పార్టీ పతాకాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు ఆశలు వదులుకున్నారని ఇప్పటికిప్పుడు ఏ ఎన్నికలు నిర్వహించినా బీఆర్ఎస్‌కు ఘన విజయాన్ని అందించేందుకు కంకణబద్ధులై ఉన్నారన్నారు. అందుకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం వెనకడుగు వేస్తున్నదన్నారు. బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గ యువజన విభాగం మాజీ అధ్యక్షుడు లోకసాని కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సరూర్‌నగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు ఇంటూరి అంకిరెడ్డి, సాజిద్, రాగం ఎల్లయ్యయాదవ్, ఇస్మాయిల్, యూత్ మాజీ ఉపాధ్యక్షుడు గౌని శ్రీనివాస్‌గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్, సుశీలరెడ్డి, రాజేష్‌గౌడ్, కొండా గిరిగౌడ్, రిషి, గోవర్ధన్‌రెడ్డి, జహీర్, ప్రత్యూష్, కడారి రాజు తదితరులు పాల్గొన్నారు.

లిబర్టీ చౌరస్తాలో..

ఎల్బీనగర్ : బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని



మన్సూరాబాద్‌లో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



జెండా పండుగలో పార్టీ పతాకాన్ని ఎగురవేస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ జెండా పండుగలో భాగంగా లింగోజిగూడ డివిజన్ పరిధిలోని లిబర్టీ చౌరస్తాలో పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ లింగోజిగూడ డివిజన్ అధ్యక్షుడు వరప్రసాద్‌రెడ్డి, తిలక్‌రావు, ఇంద్రాజీ, పార్వతి, తోట రాజశేఖర్‌రెడ్డి, నాయకులు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

మన్సూరాబాద్ : వరంగల్ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు నియోజకవర్గం నుంచి గులాబీ శ్రేణులు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ రజత్సోవాల్లో భాగంగా శనివారం మన్సూరాబాద్‌లో నిర్వహించిన జెండా పండుగలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, డివిజన్ పార్టీ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, సీనియర్ నాయకులు టంగుటూరి నాగరాజు, పోచబోయిన జగదీష్‌యాదవ్, మహిళా అధ్యక్షురాలు ధనలక్ష్మీవెంకట్‌రెడ్డి, నాయకులు రఘువీర్‌రెడ్డి పాల్గొన్నారు.

వనస్థలిపురం, బీఎన్‌రెడ్డినగర్‌లలో..

వనస్థలిపురం : వరంగల్‌లో ఆదివారం నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు ఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం బీఎన్‌రెడ్డినగర్, వనస్థలిపురం డివిజన్లలో బీఆర్ఎస్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, చింతల రవికుమార్‌గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 27న మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో వరంగల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, నాయకులు మువ్వ సతీష్‌చౌదరి, అనిల్ చౌదరి, మనోజ్‌కుమార్, గడ్డం మల్లేష్‌గౌడ్, లగ్గొని శ్రీధర్‌గౌడ్, లతా ఆనంద్‌రాజ్ పాల్గొన్నారు.

మీర్‌పేట్, జిల్లెలగూడలలో..

సరూర్‌నగర్ : వరంగల్‌లో జరుగనున్న బీఆర్ఎస్ రజతోత్సవాలను పురస్కరించుకుని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం మీర్‌పేట్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో పార్టీ జెండాలు ఆవిష్కరించారు. మీర్‌పేట్, జిల్లెలగూడ ప్రాంతాల్లో ర్యాలీలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ మేయర్ దుర్గాదీప్‌లాల్, మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్‌రెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేశ్‌గౌడ్, శ్రీనునాయక్, పలువురు మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జిల్లెలగూడలో పార్టీ జెండావిష్కరణలో పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు

కేసీఆర్ ఫొటో ఉన్న ఫ్లెక్సీలు చూస్తేనే కాంగ్రెస్‌కు వణుకు

● బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అరవింద్‌శర్మ

ఎల్బీనగర్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫొటోలు ఉన్న ఫ్లెక్సీలను చూస్తేనే కాంగ్రెస్‌కు వణుకు పుడుతుందని బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ అన్నారు. ఆర్‌కేపురం డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వరంగల్ సభ ప్రచారం కోసం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించడాన్ని నిరసిస్తూ అష్టలక్ష్మీ కమాన్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పేరు వింటేనే కాంగ్రెస్ ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి భయం వేస్తుందన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం అవుతుందని ఇంటలిజెన్స్ రిపోర్టు రావడంతో కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. ఫ్లెక్సీలను తీసివేయించడం పిరికిపందల చర్య అని ఆయన అన్నారు. జీహెచ్‌ఎంసీ అధికారులు కాంగ్రెస్ పార్టీకి తొత్తులుగా మారి ఫ్లెక్సీలు తొలగించడం తగదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఆర్‌కేపురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, రామాచారి, గొడుగు శ్రీనివాస్, సాజిద్, కొండ్ర శ్రీనివాస్, కంచర్ల శేఖర్, పెంబర్తి శ్రీనివాస్, వెంకటేష్‌గౌడ్, జైశ్రీమన్నారాయణ, శ్యామ్‌గుప్తా, జాహెద్, జగన్, రమేష్ కుర్మ, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



అష్టలక్ష్మీ కమాన్ ఫ్లెక్సీ వద్ద నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, నగేష్ తదితరులు

గోల్డ్ అప్రైజర్స్‌కు గౌరవం ఇవ్వాలి

చంపాపేట, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): బ్యాంక్ ఉద్యోగులతో సమానంగా గోల్డ్ అప్రైజర్స్‌కు గౌరవం ఇవ్వాలని అఖిల భారత బ్యాంక్ ఉద్యోగుల సంఘం(ఏఐఈబీఏ)జాతీయ కార్యదర్శి బీఎస్.రాంబాబు అన్నారు. చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ ఇన్నర్‌రింగ్‌రోడ్‌లోని ఏపీఆర్ గార్డెన్‌లో శనివారం తెలంగాణ ఆల్‌బ్యాంక్స్ గోల్డ్ అప్రైజర్స్ ఫెడరేషన్ ప్రథమ మహాసభను ఘనంగా నిర్వహించారు. ఈ సభకు టీఎస్, ఏపీ బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు టి.రవీందర్‌నాథ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా రాంబాబు హాజరై మాట్లాడుతూ బ్యాంకుల ఆర్థిక వృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న గోల్డ్ అప్రైజర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయడంతో పాటు అప్రైజర్స్ కుటుంబ సభ్యులకు ఆరోగ్య కార్డులను అందజేయాలని కోరారు. అనంతరం పహల్గాంలో ఉగ్రదాడిలో మరణించిన వారికి శ్రద్ధాంజలిగా మహాసభ రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఫెడరేషన్ సంయుక్త కార్యదర్శులు పివి.కృష్ణారావు, నల్లపరెడ్డి, ఉపప్రధాన కార్యదర్శులు సమద్‌ఖాన్, అజయ్‌కుమార్, మధుసూదన్, టీఎస్ ఆల్‌బ్యాంక్స్ గోల్డ్ అప్రైజర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు అర్రోజు రాఘవాచారి, ఏపీ అధ్యక్షుడు ఈ.శ్రీనివాస్ పాల్గొన్నారు.



మహాసభలో మాట్లాడుతున్న ఏఐఈబీఏ జాతీయ కార్యదర్శి రాంబాబు

క్రికెట్ బెట్టింగ్ చేస్తున్న నలుగురి అరెస్ట్

● రూ.4.10లక్షల నగదు స్వాధీనం

సైదాబాద్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): ఆఫ్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్ వ్యాపారం నిర్వహిస్తూ డబ్బులు దండుకుంటున్న నలుగురిని సైదాబాద్ పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద రూ.4.10లక్షల నగదు, ఐదు మొబైల్ ఫోన్లు, బెట్టింగ్‌కు ఉపయోగిస్తున్న సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. చంపాపేట కేశవనగర్‌లో ఓ ఇంటిలో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారని శుక్రవారం రాత్రి సైదాబాద్ పోలీసులకు సమాచారమందింది. వెంటనే పోలీసులు దాడి చేసి బెట్టింగ్ నిర్వహిస్తున్న గుడిమల్కాపురంకు చెందిన జి.శరత్‌చంద్ర, కార్వాన్‌కు చెందిన సందీప్‌కర్, తాళ్లగడ్డకు చెందిన సాయికుమార్, కేశవనగర్‌కు చెందిన ఉత్తమ్ చంద్రయాదవ్‌లను అరెస్ట్ చేశారు. వారి వద్ద నగదు, ఫోన్లు, సామగ్రి స్వాధీనం చేసుకున్నారు.

మునివాహన ఉత్సవాలు చేస్తున్నందుకే నాపై దాడి

● చిలుకూరు బాలాజీ మందిరం ప్రధాన అర్చకులు రంగరాజన్

పంజాగుట్ట, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): దళితులను భుజంపై ఎక్కించుకుని ఆలయంలోకి ప్రవేశింప చేసే మునివాహన ఉత్సవాలు చేస్తున్నందుకే తనపై దాడి చేశారని చిలుకూరు బాలాజీ మందిరం ప్రధాన అర్చకులు సీఎస్ రంగరాజన్ చెప్పారు. తనపై దాడి చేయడమే కాక అసత్య ఆరోపణలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానన్నారు. పరువు నష్టం దావా కూడా వేస్తానన్నారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు మారేడు మోహన్, నగర ప్రధాన కార్యదర్శి కె.అర్వింద్ కుమార్‌తో కలిసి ఆయన మాట్లాడారు. ఫిబ్రవరి 7న తన ఇంటిపైకి 20 మందికి పైగా వచ్చి దాడికి పాల్పడ్డారని రంగరాజన్ తెలిపారు. రామరాజ్యం కోసం ఏం పని చేస్తున్నావని ప్రశ్నిస్తూ తన భుజంపై నామాలు ఉన్న చోట కాలుతో తన్నారని ఆయన చెప్పారు. ఉగాదిలోగా సైన్యాన్ని నిర్మించడమేకాక, వనరులు ఏర్పాటు చేయాలన్నారని గుర్తు చేశారు. చిన్న జీయర్ స్వామి తమ టార్గెట్ అంటూ వెళ్లిపోయారని రంగరాజన్ తెలిపారు.



మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

ఓఆర్ఆర్‌పై ఫెవికోల్ ట్యాంకర్ దగ్ధం

అబ్దుల్లాపూర్‌మెట్, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): ఔటర్ రింగు రోడ్డుపై ఫెవికోల్ లోడ్‌తో వెళ్తున్న ట్యాంకర్‌లో షాట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి ట్యాంకర్ క్యాబిన్ కాలిపోయింది. ఈ ఘటన శనివారం ఉదయం అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని తారామతిపేట వద్ద ఓఆర్ఆర్‌పై జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుజరాత్‌లోని ఓ కంపెనీ నుంచి ఫెవికోల్‌ను తీసుకుని ట్యాంకర్ బయలుదేరింది. శామీర్‌పేట వద్ద ఔటర్ రింగురోడ్డు ఎక్కిన ట్యాంకర్ పెద్దఅంబర్‌పేట్ విజయవాడ జాతీయ రహదారి వైపుకు వస్తుంది. ట్యాంకర్ తారామతిపేట వద్దకు రాగానే ఉన్నట్టుండి క్యాబిన్‌లో నుంచి మంటలు వచ్చాయి, దీన్ని గమనించిన డ్రైవర్ అక్రమ్ మెహతాబ్ షేక్ ట్యాంకర్‌ను పక్కకు ఆపి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. ఎంతకు మంటలు అదుపులోకి రాకపోవడంతో వెంటనే ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చాడు. అక్కడికి చేరుకుని ఫైర్ సిబ్బంది మంటలు ఆర్పేశారు. అప్పటికే క్యాబిన్ కాలిపోయింది.



ఆస్పత్రిలో ఆందోళన చేపడుతున్న బాధితులు

మహిళను వైద్యుడు దుర్భాషలాడాడని ఆస్పత్రిలో బాధితులు ఆందోళన

వనస్థలిపురం: వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ ఆస్పత్రిలో డెలివరి కోసం వచ్చిన మహిళపై మత్తు డాక్టర్ దుర్భాషలాడిన సంఘటనలో బాధితులు ఆస్పత్రిలో ఆందోళన నిర్వహించారు. వివరాల ప్రకారం.. మన్సూరాబాద్ సహారాకు చెందిన జ్యోతి(23) ఈనెల 22న డెలివరి కోసం వనస్థలిపురంలోని పిస్తాహౌస్ వెనుకాల ఉన్న లైఫ్ స్ప్రింగ్ ఆస్పత్రిలో చేరారు. కాగా డెలివరి సమయంలో ఆస్పత్రికి చెందిన మత్తు డాక్టర్ ప్రమోద్ సదరు మహిళతో దుర్భాషలాడాడు. దీంతో మనసులో పెట్టుకున్న సదరు మహిళ డెలివరి అనంతరం తన ఇంటికి వెళ్లి ఆస్పత్రిలో జరిగిన విషయం తన భర్త కిరణ్‌కు వివరించింది. దీంతో ఆగ్రహించిన అతను ఆస్పత్రిలో శనివారం ఆందోళన నిర్వహించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళన చేపడుతున్న వారికి నచ్చజెప్పి అక్కడ నుంచి పంపించడంతో గొడవ సద్దుమనిగింది.



మీర్‌పేట్‌లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి తదితరులు



కొత్తపేటలో కొవ్వొతుల ర్యాలీ నిర్వహిస్తున్న కార్పొరేటర్ పవన్‌కుమార్



చిత్రాలేఅవుట్ వద్ద ర్యాలీలో మహాత్మాగాంధీ లా కళాశాల చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్



ఆర్‌కేపురంలో తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు శ్రీనివాస్

కశ్మీర్ మృతులకు సంతాపంగా కొవ్వొత్తుల ర్యాలీ

సరూర్‌నగర్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాదులు పర్యాటకులపై చేసిన దాడి యావత్ భారతదేశంపై చేసిన దాడిలాంటిదని, దేశంలో అశాంతి, అలజడి సృష్టించడానికే ముష్కరులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి అన్నారు. మీర్‌పేట్‌లోని టీకేఆర్ ఇంజనీరింగ్ కాలేజీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి మృతులకు ఘనంగా నివాళులర్పించారు.



కొవ్వొత్తుల ర్యాలీతో మృతులకు నివాళులర్పిస్తున్న శ్రీసాయినగర్‌కాలనీ సౌత్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి తదితరులు

బీఎస్పీ ఆధ్వర్యంలో..

బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడ అంబేడ్కర్ చౌరస్తాలో బీఎస్పీ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షుడు కేతావత్ బహుగుణనాయక్ ఆధ్వర్యంలో కాశ్మీర్ మృతులకు సంతాపం తెలుపుతూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మృతులకు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.

వనస్థలిపురం : ఉగ్రవాదుల దాడిలో మృతి



కొవ్వొత్తుల ప్రదర్శనలో సీపీఐ సరూర్‌నగర్ మండల కమిటీ నేతలు

చెందిన వారి ఆత్మశాంతించాలని కోరుతూ బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ ఎన్జీవోస్‌కాలనీలో శనివారం టీడీపీ మల్కాజిగిరి పార్లమెంట్ అడహక్ కమిటీ సభ్యుడు గద్దె విజయ్‌నేత ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు.

మన్సూరాబాద్ : ఉగ్రవాదులు జరిపిన దాడిని నిరసిస్తూ నాగోల్ డివిజన్ శ్రీసాయినగర్‌కాలనీ సౌత్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీతో మృతులకు నివాళులర్పించారు.

సైదాబాద్ : ఉగ్రవాద దాడిని ఖండిస్తూ మాదన్నపేటలోని వీరాంజనేయస్వామి ఆలయం వద్ద బీజేపీ నేతలు పాకిస్తాన్ కాగితపు జెండాలను కిందవేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. భారత్ వైపు చూడాలంటే భయపడేలా పాకిస్తాన్‌పై ప్రతీకార చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఆర్‌కేపురం, సరూర్‌నగర్‌లో..

ఎల్బీనగర్ : ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పిస్తూ ఆర్‌కేపురం, సరూర్‌నగర్ ప్రాంతాల్లో కొవ్వొత్తుల ప్రదర్శనలు నిర్వహించారు. ఆర్‌కేపురంలో నిర్వహించిన కొవ్వొత్తుల ప్రదర్శనలో తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మునిపల్లె శ్రీనివాస్ పాల్గొని ఉగ్రదాడిని ఖండించారు.

కొత్తపేట : కాశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ శనివారం రాత్రి కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్ ఆధ్వర్యంలో కొవ్వొతుల ర్యాలీ నిర్వహించారు. మోహన్ చౌరస్తా నుంచి కమర్షియల్ టాక్స్ కాలనీ వరకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మృతులకు మౌనం పాటిస్తూ నివాళులర్పించారు.



ఎన్జీవోస్ కాలనీలో ఉగ్రవాదులు దిష్టిబొమ్మను దహనం చేస్తున్న టీడీపీ నాయకుడు విజయ్‌నేత తదితరులు